సాక్షి గుంటూరు

మంగళవారం । 18 । జూలై । 2023



గండాలయ గుడి కిటకిట

మంగళగిరి: గండాలయ స్వామి సోమవారం దర్శనానికి భక్తులు బారులు తీరారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అమావాస్య హోమం

పిట్లలవానిపాలెం: చందోలు బగళాముఖి గుడిలో సోమవారం రాత్రి 53వ దివ్య అమావాస్య హోమం నిర్వహించారు. చంద్రయాన్ -3 చిహ్నాలతో అమ్మవారిని అలంకరించడం విశేషం.

దశ సహస్ర కదలీ ఫలార్చన



అద్దంకి: శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామికి ఆమావాస్య సందర్భంగా సోమవారం దశ సహస్ర కదలీ ఫలార్చన నిర్వహించారు. 10 వేల అరటిపండ్లతో పూజ నిర్వహించారు.

న్యూస్‌రీల్

22న చిలకలూరిపేటలో జాబ్‌మేళా

నరసరావుపేట: చిలకలూరిపేట మార్కెట్ యార్డులో ఈనెల 22వ తేదీన డిపార్టుమెంట్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రెనింగ్ ఆధ్వర్యంలో ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో జాబ్‌మేళాకు చెందిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. విద్యార్హతను బట్టి రూ.10వేల నుంచి రూ.30వేల వరకు జీతం ఉంటుందని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, డీఆర్‌ఓ కె.వినాయకం, డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి కె.సంజీవరావు పాల్గొన్నారు.

యార్డుకు 37,050 బస్తాల మిర్చి రాక



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు సోమవారం 37,050 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 34,864 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.11,500 నుంచి రూ.23,500 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.10,500 నుంచి రూ.25,500 వరకు పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాకు రూ.12,000 నుంచి 21,500 వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాల మిర్చికి రూ. 14,000 నుంచి రూ. 24,700 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధర లభించింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 11,284 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి తెలిపారు.


ఐదుగురు ఉపాధ్యాయుల సస్పెన్షన్

వినుకొండ (నూజెండ్ల): వినుకొండలోని మహాత్మా జ్యోతీరావ్ పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ జిల్లా బీసీ సంక్షేమాధికారి వెంకటేశ్వర్లు సోమవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. సదరు కాపీలు తనకు అందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ ప్రసాద్ వెల్లడించారు. సస్పెండ్ అయిన వారిలో తెలుగు ఉపాధ్యాయులు టి.బాబూరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు కె.లింకన్, సైన్స్ ఉపాధ్యాయురాలు ఎం.రాధ, సోషల్ ఉపాధ్యాయురాలు కె.కన్యాకుమారి, పీఈటీ నాగరాజు ఉన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరుపై ఫిర్యాదులు రావడంతో గత వారం స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు పాఠశాలను తనిఖీ చేసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టి బాధ్యులైన ఉపాధ్యాయులపై సస్పెన్షన్ వేటు వేశారు.

విద్యుత్ వాహనాలతో కాలుష్యం తగ్గుదల

గుంటూరు వెస్ట్: విద్యుత్ వాహనాలతో కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణ హితానికి తోడ్పడవచ్చని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. నెడ్ క్యాప్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇన్‌స్టాల్‌మెంట్ విధానంలో అందించిన విద్యుత్ వాహనాలకు జేసీ జి.రాజకుమారితో కలిసి కలెక్టర్ సోమవారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిర ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నెడ్‌క్యాప్ జీరో పేమెంట్ విధానంలో అందిస్తున్న ఈ వాహనాలను అధికారులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 90 నుంచి 100 కిలోమీటర్లు ప్రయాణించే వీలుంటుందని వెల్లడించారు. డీఆర్‌ఓ చంద్రశేఖరరావు, నెడ్‌క్యాప్ జీఎం వి.కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 517.90 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 1,350 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 808.90 అడుగుల వద్ద ఉంది.

సార్వత్రిక సంబరం

ఆశాజనకంగా వర్షాలు

- ముమ్మరంగా ఖరీఫ్ పనులు
- సంక్షేమ ప్రభుత్వ సాయం
- రైతు భరోసాతో పెట్టుబడి
- సబ్సిడీపై విత్తనాలు
- సిద్ధంగా 37 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు
- విరివిగా పంట రుణాలు



ట్రాక్టర్‌తో దుక్కులు చేస్తున్న రైతు

సాక్షి ప్రతినిధి, గుంటూరు/కొరిటిపాడు: వరుణ దేవుడు కరుణిస్తున్నాడు. నాలుగేళ్లుగా వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతన్నకు అండగా నిలుస్తోంది. వ్యవసాయాన్ని పండుగలా మారుస్తోంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. అన్నదాతలు కోటి ఆశలతో సాగుకు సన్నద్ధమవుతున్నారు.

నైరుతి రాకతో ఆనందంగా..

ఈ ఏడాది కూడా వ్యవసాయం కలసి వస్తుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది. నైరుతి రుతు పవనాలు విస్తరించి సకాలంలో వర్షాలు కురుస్తుండటం రైతులకు ఆనందాన్ని ఇస్తోంది. జూలై 17 నాటికి సాధారణ వర్షపాతం 187.5 మిల్లీ మీటర్లు కురవాల్సి ఉండగా, 247.1 మి.మీ వర్షపాతం నమోదైంది. ఫలితంగా కర్షకులు సేద్యానికి ఉత్సాహంగా ముందుకు కదులుతున్నారు.

సంక్షేమమే ఆలంబనగా..

రైతులకు పెట్టుబడి సమస్య లేకుండా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా నగదును జూన్ 2నే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసింది. మొదటి విడతలో 1,22,500 మంది రైతులకు రూ.91.87 కోట్లు జమ చేసింది. జిల్లాలో 249 రైతు భరోసా కేంద్రాలు ఉండగా.. వైఎస్సార్ యంత్రసేవ పథకం ద్వారా 300 కస్టమ్ హయరింగ్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. యాంత్రీకరణ అందుబాటులోకి రావడంతో రైతులు యంత్రాలు, యంత్ర పరికరాలతో ఖరీఫ్ సీజన్‌కు భూములను సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఏడాది భూసార పరీక్షలు పెద్ద ఎత్తున చేపట్టారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 500 మట్టి నమూనాలను తీసి గుంటూరులోని ల్యాబ్‌కు పంపి పరీక్షలు చేయించుకున్నారు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయన ఎరువులు వినియోగిస్తే పెట్టుబడి వ్యయం తగ్గించుకోవచ్చు.

చిరుధాన్యాల సాగుకు పెద్దపీట

ఈ ఏడాది చిరుధాన్యాల సాగుకు ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయి. 2023వ సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి మిల్లెట్ ఇయర్‌గా ప్రకటించింది. ఈ నేపథ్యంలో చిరుధాన్యాల సాగు ప్రోత్సాహానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రత్యేక క్లస్టర్లను ఏర్పాటు చేసి చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తోంది.

విత్తనాలు సిద్ధం..

జిల్లాలో వరి తర్వాత అత్యధికంగా పత్తి, మిరప పంటలు సాగు చేయనున్నారు. జిల్లాలో వరి 66,494 హెక్టార్లలో, పత్తి 30,566 హెక్టార్లలో, మిరప 22,391 హెక్టార్లలో సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు. దీని కోసం 33,239 క్వింటాళ్ల వరి విత్తనాలు, 1,83,378 ప్యాకెట్ల పత్తి విత్తనాలు, 5,53,925 ప్యాకెట్ల(10 గ్రాములు) మిరప విత్తనాలను అధికారులు అందుబాటులో ఉంచారు. పత్తిపాడు, తాడికొండ, పొన్నూరు నియోజకవర్గాల పరిధిలోని ఆర్‌బీకేలలో పత్తి, మిరప విత్తన ప్యాకెట్లను రైతులకు అందుబాటులో ఉంచారు. ఇప్పటికే ఏపీ సీడ్స్ ద్వారా 1,700 క్వింటాళ్ల జీలుగ, పిల్లిపెసర, జనుము విత్తనాలను 50 శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేశారు. విత్తన పంపిణీకి డీ–క్రిషి యాప్‌లో చురుగ్గా రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి.

3,215 హెక్టార్లలో సాగు ప్రారంభం

జిల్లాలో ఖరీఫ్ పంటల సాధారణ సాగు విస్తీర్ణం 1,29,845 హెక్టార్లు కాగా, ఇప్పటి వరకు 3,215 హెక్టార్లలో రైతులు పంటలు సాగు చేశారు. అందులో వరి 553 హెక్టార్లు, ప్రత్తి 2,061 హెక్టార్లు, మొక్కజొన్న 8 హెక్టార్లు, పసుపు 202 హెక్టార్లలో సాగు చేసినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

చురుగ్గా రుణాలు

2023–24లో రూ.7,424 కోట్ల పంట రుణాలు పంపిణీ చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.4,380 కోట్లు, రబీ సీజన్‌లో రూ.3,044 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. గతనెల రోజులుగా పంట రుణాల మంజూరు ముమ్మరంగా సాగుతోంది.

రైతులకు నాణ్యమైన విత్తనాలు



ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించేందుకు ఏర్పాట్లు చేశాం. రైతులు ఆథరైజ్డ్ డీలరు దగ్గర ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే తీసుకోవాలి. విత్తనం కొన్న తర్వాత బిల్లు తప్పనిసరిగా భద్రపరుచుకోవాలి. రైతులకు ఆర్‌బీకే స్థాయిలోనే అన్ని రకాల సేవలు అందిస్తున్నాం. ఆర్‌బీకేల్లో రైతులకు అందుబాటులో 15 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను ఉంచుతున్నాం.

– నున్నా వెంకటేశ్వర్లు, డీఏఓ, గుంటూరు

కరువుదీరా ఎరువులు

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జిల్లాకు 97,006 మెట్రిక్ టన్నులు ఎరువులు అవసరమని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి నివేదిక పంపింది. యూరియా 39,850 మెట్రిక్ టన్నులు, డీఏపీ 19,208, కాంప్లెక్స్ 29,776, ఎంఓపీ 3,194, ఎస్ఎస్‌పీ 4,978 మెట్రిక్ టన్నులు అవసరమవుతాయని అంచనా. ఇప్పటికే మార్క్‌ఫెడ్, హోల్‌సేల్ డీలర్లు, ఆర్‌బీకేలు, రిటైల్ డీలర్లు, పీఏసీఎస్‌ల వద్ద 36,817 మెట్రిక్ టన్నుల ఎరువులు సిద్ధంగా ఉన్నాయి. ఆర్‌బీకేల్లోనే రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

మంగళగిరి: మండలంలోని కృష్ణాయపాలెం జగనన్న లేఅవుట్‌లో ఈనెల 24న జరిగే ఇళ్ల నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో ఏర్పాట్లను సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ పరిశీలించారు. ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ వాహనాల పార్కింగ్, బారికేడ్ల ఏర్పాటు, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యంతోపాటు నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లకు సంబంధించి జాగ్రత్తలను తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పీడీ యుగంధర్‌కుమార్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఏఎస్పీ కొల్లి శ్రీనివాసరావు, ఎస్‌బీ డీఎస్పీ సుభాష్, తుళ్లూరు డీఎస్పీ పోతురాజు, నార్త్‌జోన్ డీఎస్పీ జె.రాంబాబు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారీ

గుంటూరు వెస్ట్: ఓటర్ల జాబితా తయారీ పారదర్శకంగా చేపడతామని, దీనికి రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, జీఎంసీ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి కలెక్టర్ స్పెషల్ సమ్మరీ రివిజన్–2024 నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్‌లో భాగంగా ఈనెల 21 నుంచి వచ్చేనెల 21 వరకు బూత్ లెవెల్ అధికారులు వారి పరిధిలోని ఇంటింటికీ వెళ్ళి అర్హత కలిగిన వారిని కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడం, ఊరికి దూరంగా వెళ్లిపోయిన, మరణించిన వారి ఓట్లను తొలగించడం, ఇంటి నంబర్లు, ఇతర వివరాలను సరిచేయడం చేయాలన్నారు. దీనిపై ఇప్పటికే బీఎల్వోలకు పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చామని చెప్పారు. రాజకీయ పార్టీల నాయకులు చేసిన కొన్ని సూచనలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో డీఆర్వో చంద్రశేఖరరావు, జీఎంసీ అదనపు కమిషనర్ పెద్ది రోజా, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

'గుండెలు' గెలిచే

పేద రోగులకు ప్రభుత్వం అండ

- జీజీహెచ్‌లో ఉచితంగా గుండె వైద్యం
- పైసా తీసుకోకుండా అత్యాధునిక శస్త్రచికిత్సలు
- డాక్టర్ గోఖలే ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ద్వారా బైపాస్ సర్జరీలు



గుండె ఆపరేషన్ చేసిన అనంతరం డాక్టర్ గోపాలకృష్ణ గోఖలే బృందం విజయోత్సవం



క్యాథ్‌ల్యాబ్ మిషన్



ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు కొరివి కిషోర్. గుంటూరు ఏటీ అగ్రహారం నాలుగో లైనులో నివసిస్తున్న ఇతను న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఎనిమిది నెలలుగా గుండె సమస్యతో బాధపడుతూ పలు ప్రైవేటు ఆస్పత్రులకు తిరిగారు. గుండెకు బైపాస్ సర్జరీ చేయాలని, రూ. 10 లక్షలు ఖర్చు అవుతోందని వైద్యులు స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నా.. రూ. 3 లక్షల వరకు అవుతోందని చెప్పడంతో ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్న కిషోర్ గతనెల 20న గుంటూరు జీజీహెచ్ వైద్యులను సంప్రదించారు. వైద్యులు ఆపరేషన్ పూర్తి ఉచితంగా చేస్తామని భరోసా ఇచ్చారు. గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన సహృదయ ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే గతనెల 26న కిషోర్‌కు పైసా ఖర్చులేకుండా బైపాస్ సర్జరీని గుంటూరు జీజీహెచ్‌లో ఉచితంగా చేశారు. కిషోర్ ఈనెల 6న ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. ప్రాణాలపై ఆశలు వదులకుని జీజీహెచ్‌కు వచ్చానని, ప్రభుత్వం తనకు కొత్త జీవితాన్ని ప్రసాదించిందని కిషోర్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరు మెడికల్ : రాష్ట్రంలో పేదల పెద్దాస్పత్రిగా పేరుగడించిన గుంటూరు జీజీహెచ్‌లో గుండె జబ్బుల వైద్య విభాగం బలోపేతానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోంది. ప్రజల ప్రాణాలకు భరోసా కల్పిస్తోంది. దీనిలో భాగంగా అత్యాధునిక వసతులు కల్పించింది. ఫలితంగా కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా జీజీహెచ్ వైద్యులు అత్యంత క్లిష్టమైన గుండె బైపాస్ శస్త్రచికిత్సలనూ సహృదయ ట్రస్టు ద్వారా విజయవంతంగా చేస్తున్నారు.

24 గంటలూ అందుబాటులో..

డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా గుంటూరు జీజీహెచ్ కార్డియాలజీ వైద్య విభాగంలో క్యాథ్‌ల్యాబ్ వైద్యసేలు 24 గంటలూ దిగ్విజయంగా అందుతున్నాయి.

గుండెపోటు రోగులకు సత్వరమే యాంజియోగ్రామ్ చేసి సకాలంలో వైద్యం అందించి వైద్యులు ప్రాణాలు కాపాడుతున్నారు. కార్డియాలజి విభాగాధిపతి డాక్టర్ నాతాని శ్రీకాంత్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కరోడి మురళీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ బుజ్జిబాబు, డాక్టర్ రాజేంద్ర, డాక్టర్ శివశంకర్, ఆరుగురు పీజీ వైద్యుల ఆధ్వర్యంలో ఈ సేవలు అందుతున్నాయి. నర్సింగ్‌తోపాటు ఇతర పారామెడికల్ సిబ్బంది అదనంగా ఉండడం వల్ల రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్యం అందుతోంది.

జీజీహెచ్‌లో గుండె చికిత్సలు అందుకున్న రోగులు ఇలా..

సంవత్సరం	రోగులు	క్యాథ్‌ల్యాబ్ ఆపరేషన్లు
2021	15,171	1,074
2022	10,984	1,294
2023 (జూన్ వరకు)	3,726	823

బైపాస్ సర్జరీ అవసరమైన రోగులు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

97010 41234, 98855 11702

రోజూ వైద్య సేవలు

అత్యవసర గుండె చికిత్స కోసం వచ్చే రోగులకు రోజూ క్యాజువాలిటీలో కార్డియాలజిస్టులు అందుబాటులో ఉండి ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారు. సోమ, బుధ, శుక్రవారాలు ఓపీ నిర్వహిస్తున్నారు. హృద్రోగ సమస్యలకు ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నారు. ఓపీ రోజుల్లో రోజూ 250 మంది వరకు బాధితులు చికిత్స పొందుతున్నారు.

రెగ్యులర్‌గా బైపాస్ సర్జరీలు



సహృదయ ట్రస్టు ఆధ్వర్యంలో గుంటూరు జీజీహెచ్‌లో రెగ్యులర్‌గా గుండె బైపాస్ సర్జరీలు ఉచితంగా చేస్తున్నాం. దీనికి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ప్రభుత్వం మాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేర్చి పేదలకు కార్పొరేట్ వైద్య సేవలను ఉచితంగా అందిస్తాం. జీజీహెచ్ వైద్యులకూ బైపాస్ సర్జరీల్లో శిక్షణ ఇస్తున్నాం. గుండె జబ్బు రోగులు బైపాస్ సర్జరీ చేయించుకోవాలనుకుంటే ముందస్తుగా సూచించిన నంబర్లకు ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలి.

– డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణ గోఖలే

న్యూరో రేడియాలజీ సేవలు అందిస్తాం



కార్డియాలజీ వైద్య సేవలతోపాటు న్యూరో రేడియాలజీ వైద్య సేవలనూ క్యాథ్ ల్యాబ్‌లో అందిస్తున్నాం. మెదడు రక్తనాళాల్లో పూడికలు, కాళ్ళ రక్తనాళాల్లో ఏర్పడే పూడికలు తీసివేసి స్టంట్‌లు వేస్తున్నాం. వీఐపీలకు ప్రత్యేకంగా ఒక గదిని ఏర్పాటుచేసి ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నాం. ఎలాంటి కార్డులూ లేనివారికి నామమాత్రపు ఫీజులతో నాణ్యమైన మెరుగైన ఆధునిక క్యాథ్‌ల్యాబ్ వైద్యసేవలు అందిస్తున్నాం.

– డాక్టర్ బొర్రా విజయ్‌చైతన్య, కార్డియాలజిస్ట్

24 గంటల్లోనే అన్ని పరీక్షలు



కార్డియాలజీ వైద్య విభాగంలో రోగి వచ్చిన 24 గంటల్లోనే అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడంతోపాటు, ఆపరేషన్లూ చేసి రోగుల ప్రాణాలకు భరోసా ఇస్తున్నాం. రోజూ 100 మందికి ఆస్పత్రికి వచ్చిన వెంటనే టూడీ ఎకో పరీక్ష చేసి గుండె జబ్బు నిర్ధారణ చేయడంతోపాటు, అవసరమైన వారికి యాంజియోగ్రామ్ కూడా చేస్తున్నాం. అన్నిరకాల వైద్యసేవలనూ ఉచితంగా అందిస్తున్నాం. రూ.లక్షల ఖరీదు చేసే ఆపరేషన్లూ పైసా ఖర్చులేకుండా చేస్తున్నాం.

– డాక్టర్ కరోడి మురళీకృష్ణ, కార్డియాలజీ అసోసియేట్ ప్రొఫెసర్



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జేసీ రాజకుమారి

సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక కార్యక్రమాలు

గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు వెస్ట్: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం, స్పందన, జగనన్న సురక్షలాంటి ప్రత్యేక కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరం నిర్వహిస్తోందని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ఉండే వారి సమస్యలు అక్కడికక్కడే నిర్వహించేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ఈనెలాఖరు వరకు జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమంలో అందిన ఫిర్యాదులు నూరు శాతం పరిష్కారం కావాల్సిందేనని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతర వచ్చిన 192 అర్జీలను కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డీఆర్వో చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్ లలిత, జిల్లా అధికారులు పరిశీలించారు.

డాక్టర్ కుప్ప స్వామి కాకినాడకు బదిలీ

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ కార్డియో థొరాసిక్ విభాగం (సీటీఎస్) అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కుప్పుస్వామిని కాకినాడకు బదిలీ చేస్తూ సోమవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయం నుంచి గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయానికి ఉత్తర్వులు వచ్చాయి. ఆయనతోపాటు సీటీఎస్ వైద్య విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రమోద, డాక్టర్ విజయలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మోతిలాల్‌లకు మెమో జారీ చేశారు. సీటీఎస్ వైద్య విభాగంలో విధుల్లో ఉండటం లేదని, సక్రమంగా ఆపరేషన్లు చేయడం లేదని ఆరోపణలు రావడంతో వైద్యులపై ఉన్నతాధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న డొక్కా మాణిక్య వరప్రసాద్

పట్నంబజారు: పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ చెప్పారు. బృందావన్‌గార్డెన్స్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. పేదలకు మంచి చేయాలని సీఎం జగన్ కృషి చేస్తుంటే టీడీపీ నేతలు మాత్రం పెత్తందారిలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజధాని ప్రాంతంలో ఇళ్లు ఇస్తుంటే దీనిపై కోర్టు, ఇతర సంస్థలను టీడీపీ నేతలు ఆశ్రయించటం సిగ్గుచేటన్నారు. కచ్చితంగా ఈనెల 24వ తేదీ సీఎం వైఎస్ జగన్ పేదలకు ఇళ్లు పంపిణీ చేస్తారని స్పష్టం చేశారు. చంద్రబాబు మాదిరిగా రాజధాని గ్రాఫిక్స్ చూపించడం లేదని, పక్కా పేదలకు ఇళ్లు పంచుతున్నారని వివరించారు. ఇండస్ట్రీయల్ ప్రాంతమని కొంత మంది వ్యాఖ్యలు చేస్తున్నారని, 50 వేల ఎకరాల భూముల్లో పేదలకు ఇళ్లు అందజేసినంత మాత్రానా నష్టమేమిలేదని హితవు పలికారు. బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు జగన్ అన్ని వేళలా అండగా నిలబడతారని పేర్కొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

బ్రాడీపేట బ్రాంచి, డి.నెం. 5-37-61, 4వ లైన్, బ్రాడీపేట, గుంటూరు - 522002. ఫోన్ : 0863-2241840, 2261362

స్వాధీనత ప్రకటన (APPENDIX IV) [Rule 8(1)] స్థిరాస్తి కొరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్షన్ 13 (12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ది. 17-12-2022 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన తేది: 30-11-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 38,62,826.95/- [illegible] + తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు: శ్రీ [illegible] కృపానందం, డోర్ నెం. 4-6-49/23, [illegible] 4వ క్రాస్ రోడ్డు, [illegible] గుంటూరు, ఏపి – 522007 [illegible] వారిని కోరుతూ ఒక డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత, (హామీదారులతో సహా) మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క సదరు రూల్ 8తో కలిపి చదువుకొనబడిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తులను తేది. 13-07-2023 తేదీన స్వాధీనత తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ఆయా ఋణగ్రహీతలకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు [illegible] సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా తేది : 30-11-2022 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 38,62,826.95/- [illegible] + వడ్డీ మరియు ఖర్చులు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి లోబడి ఉంటాయి. [illegible] స్వాధీనం తీసుకున్న తేదీ నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 40,35,685.95 పై [illegible] + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లింపు చేయు తేదీ వరకు చెల్లించవలెను.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్ధేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుబంధమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుండునని తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి యజమాని : శ్రీ టి. కృపానందం, డిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1152/2016, ఎస్.ఆర్.ఓ. పొన్నూరు : షెడ్యూల్ –ఎ : గుంటూరు జిల్లా, పొన్నూరు టౌన్, భావనగర్ కాలనీ నందు గల [illegible] ఫ్లాట్ నెం. 401. హద్దులు : తూర్పు : మున్సిపల్ రోడ్డు, దక్షిణం : [illegible], పడమర : [illegible], ఉత్తరం : [illegible] పై సరిహద్దుల మధ్య మొత్తం 781 చ॥గ॥ అందలి 54.95 చ॥గ॥ల అవిభక్త & పేర్కొనబడని వాటా భూమి.

షెడ్యూల్–బి : గుంటూరు జిల్లా, పొన్నూరు టౌన్ నందు మొత్తం 781 చ॥గ॥ల భూమినందు అవిభక్త బేధా పేర్కొనబడని వాటా 54.95 చ॥గ॥ తో 1175 చ॥అ॥ల విస్తీర్ణంలో [illegible] అపార్ట్‌మెంట్ నందు 3వ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం. 401 కి చెందిన నివాస ఫ్లాట్. హద్దులు : తూర్పు : [illegible], దక్షిణం : [illegible], పడమర : [illegible], ఉత్తరం : [illegible] పై సరిహద్దుల మధ్య మొత్తం 1175 చ॥అ॥ల విస్తీర్ణం లోని మొత్తం ఇతర సౌకర్యాలు మరియు సౌలభ్య హక్కులతో సహా.

స్థలం : గుంటూరు
తేది: 13-07-2023

సం/– అధీకృత అధికారి
ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ Ag. B.Sc 4 Years. ICAR Syllabus in Govt. University. Limited seats. Cont: JKC College road ✆9393477787, 7989345455

■ Paramedical - B.Sc. & Diploma కోర్సులు - Anesthesia, Cardiology, Radiology, M.L.T, O.T. Tech, Emergency, BPT, MPT, Forensic. అర్హత:ఇంటర్.(C):9581384578, 9063615623

DISTANCE EDUCATION

■ ఇంటర్ ఫెయిలయ్యారా ! చింతించవద్దు - Join Inter One Sitting. Govt. Recognised Board. Exams : October - 2023. (C) Vijayawada : 91333 40140, 89774 25849

REAL ESTATE

FLAT FOR SALE

■ గుంటూరు రాజేంద్రనగర్ 1st లైన్ గొట్టిపాటి కళ్యాణమండపం రోడ్‌లో గల శ్రీలక్ష్మి భీమినేని అపార్ట్‌మెంట్ నందు 2వ అంతస్తులో 2 బెడ్రూం ఫ్లాట్ (1175 చ.అ. క్రింద కామన్ 45 గ. స్థలం) కలదు. 9966347789, 9440670595

PLOT FOR SALE

■ ప్రకాశం జిల్లా, ముండ్లమూరు దగ్గర భూ వంద నం ప్రాజెక్ట్‌లో 4సెంట్ల నుండి 22 సెంట్ల వరకు భూ చందనం ప్లాట్లు కలవు. సెంటు రూ.60వేలు. 12సం. తరువాత రూ.7,20,000/- రెసిడెన్షియల్ పరిధి కాబట్టి. 9390037605

SERVICES

BUSINESS OFFER

■ S.Foundation కంపెనీకి ప్రాతినిధ్యం వహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో జీవిత అర్హతను కల్గి మంచి నైపుణ్యం కలిగిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును.9045058168.

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 9912105656

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ (100% జెన్యూన్) సంప్ర: ✆ 945 945 3338

MARRIAGE SERVICE

వధువు కావలెను

■ తెలగ, కాపు, బలిజ /M.C.A/Govt సెక్షన్ JNTU నరసరావుపేట/30,000/ 5.7ఎత్తు 35సం॥లు అందమైన వరునికి వధువు కావలెను. 8008678369

WANTED

■ ప్రముఖ యాడ్ ఏజెన్సీ నందు పనిచేయుటకు ఫోటో షాప్, కొరల్‌డ్రా, 3D యానిమేషన్, డిజిటల్ డిజైనర్స్, ఆర్ట్ డిజైనర్స్, కాపీ రైటర్, క్రియేటివ్ హెడ్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. 9966696393

■ మా ఫ్యామిలీ రెస్టారెంట్ నందు నాన్‌వెజ్ వంట మాస్టారు కావలెను. భోజనం+ వసతి+ ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. 8309295896, 8142088308

■ ప్రముఖ 2వీలర్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్ కావలెను. Cont: మేదరమెట్ల ✆9704344798

■ గుంటూరు పేరేచెర్లలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు, వడ్లమూడి సమీపంలోని ప్రముఖ మిల్క్ డైరీలో మా సంస్థ తరుపున పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు సెక్యూరిటీలో అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సూపర్‌వైజర్ అర్హతలు: 30-45సం॥ ఇంటర్ /డిగ్రీ, ఎత్తు: 05.06 పైన రిటైర్డ్ ఆర్మీ, పారా మిలటరీ వారికి ప్రాధాన్యత. గార్డ్ అర్హతలు: 23-45 సం॥,10th ఎత్తు: 05.05పైన లేబర్ యాక్ట్ ప్రకారం జీతం. ఉదయం 11గం॥ నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్ర॥ సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్‌గార్డెన్స్, ప్యారడైజ్ రెస్టారెంట్ ప్రక్కన, గుంటూరు. 7085125556, 0863-2351838

■ హోటల్ సిద్దార్థ 4/2 బ్రాడీపేట గుంటూరులో పనిచేయుటకు అనుభవం గల స్టివార్డ్స్, కెప్టెన్స్ కావలెను. జీతం: 12,000 –15,000. 9063497999, 9246769769

■ Ltd కంపెనీలో కం॥ఆపరేటర్స్, టెలికాలర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీసు ఎగ్జిక్యూటివ్స్, మని రికవరీ, ఆఫీసు బాయ్స్, హెల్పర్స్. Q:10th-PG, జీ:10-20వేలు. 7993978590

■ Star Elevators లిఫ్ట్ కంపెనీలో టెక్నీషియన్లు కావలెను. Qul:10th, ITI, డిగ్రీ✆0863-2324443, 9948034443

■ న్యూ బ్రాంచ్ ఆఫీస్‌లో టీమ్ లీడర్స్ రిటైర్డ్ గృహిణులు, స్టూడెంట్, నిరుద్యోగులు అర్జెంటుగా జాయిన్. P/T:18500, F/T:23500, Work with team✆9703749842

■ Wanted Lady Teacher to teach English for classes III-VIII & wanted Lady PET Teachers and tutors. Cont: GKR High School, Pattabhipuram, 1st line, Guntur✆8897682399, 9493785964

■ గుంటూరు చిలకలూరిపేట రోడ్‌లోని ప్రముఖ టుబాకో ఎక్స్‌పోర్ట్ కంపెనీ గోడౌన్ నందు పని చేయుటకు ఈ క్రింది అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. 1.గోడౌన్ క్లర్క్, ఇంటర్ /డిగ్రీ అర్హత(కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండవలెను), 2.ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్స్ గోడౌన్ నందు ఫోర్క్ లిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేయుటకు (డ్రైవింగ్ నందు అనుభవం కలవారికి ప్రాధాన్యత) అర్హత, అనుభవమును బట్టి జీత భత్యములు ఇవ్వబడును. సంప్ర॥ 8305850289

■ నరసరావుపేట స్టేషన్‌రోడ్ లోని Madras Premium Coffeeలో పనిచేయుటకు ఆసక్తి కలిగిన యువతి/ యువకులు కావలెను. 8గం॥ డ్యూటీ, జీతం: 11000/- ✆ 8409989998, 8885995995

■ Wanted Qualified and Experienced Female Telecallers to Work in a Reputed Organization at Guntur. Attractive Salary. Cont: 9848134894

■ Wanted Sales executives for NEXA Car Showrooms in Tenali, Guntur & Narasaraopet. Experience/ Freshers in sales can apply. 9100787054

■ గుంటూరు 10/1 అరండల్‌పేట నందు TATA Play ఆఫీసులో వర్క్ చేయుటకు సేల్స్ & సర్వీస్ ఎగ్జిక్యూటివ్స్ మహిళా కంప్యూటర్ ఆపరేటర్ కావలెను Qul:ఏదైన డిగ్రీ✆9963011848

■ నరసరావుపేట ప్రాంతంలో విస్తరణ కోసం భారతదేశపు అత్యంత విశ్వసనీయమైన 154 ఏళ్ళ కంపెనీకి బిజినెస్ అడ్వైజర్‌లు కావాలి. NBFC, VRS, Business, MLM, గృహిణులు Loan / MF పంపిణీ దారులు, రిటైర్డ్, Tax కన్సల్టెంట్లు అధికంగా సంపాదించడానికి ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. వయసు: 28 నుండి 65 సం॥ F/P Time ✆ 8008974301, 8885461800

■ బ్రాడీపేట 4/9లోని సామ్‌సంగ్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు CCO స్టోర్ ఇన్‌చార్జ్ కావలెను. సంప్ర॥ 9396222993, 9700888839

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. 88854 86421

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA ✆ 91608 35559, 78158 35561

■ We are Seeking Trained Teacher For 10th Maths (Part or Full Time For A Reputed School Chirala. Ph ✆ 98035 44555

■ Required Collection Field Executives. Salary 17K (Fixed 13K + Petrol 4K) + Incentives. Collection Team Leader Salary 25K Fixed (22K + Petrol 3K) + Incentive. Location: Guntur Town ✆ 90520 03314

■ ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్ హైదరాబాద్ లో వృద్ధులకు,పేషెంట్లకు సేవచేయుటకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి స్త్రీ/పు కా॥. జీ: 16,000- 25000/-రూం+భో॥ఫ్రీ. ఫోన్ 9390343765

■ PRADAN,ఒక ప్రధానగ్రామీణ-అభివృద్ధి లాభాపేక్ష లేని సంస్థ, భారత దేశంలోని 8 రాష్ట్రాల్లో పని చేస్తోంది. 2సంవత్సరాల + పని అనుభవం ఉన్న మహిళా నిపుణులను నియమించుకుంటుంది. దరఖాస్తు చేయడానికి 30 జూలై, 2023 లోపు సందర్శించండి. To apply website: http://www.pradan.net/join-us/#careers

20న అఖిలపక్ష రైతు సంఘాల జిల్లా సదస్సు

పాత గుంటూరు: ఈ నెల 20న అఖిల పక్ష రైతు సంఘాల జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్ తెలిపారు. బ్రాడీపేటలోని పి.ఎల్.రావు భవన్‌లో సోమవారం రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వేల్పూరి నరసింహారావు అధ్యక్షతన రైతు సంఘాల సమన్వయ సమితి సమావేశం సోమవారం నిర్వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు సదస్సు నిర్వహించనున్నట్లు చెప్పారు. సమావేశంలో తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కళ్లం రాజశేఖర్ రెడ్డి, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి పచ్చల శివాజీ, ఎ.ఐ.కె.ఎఫ్. జిల్లా కార్యదర్శి కాల్వ శ్రీధర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు పాల్గొన్నారు.

అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు ఇద్దరు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో కోచ్ శ్రీనివాసరావు

తెనాలిఅర్బన్: తైక్వాండో ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలతో ఇద్దరు బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 14 నుంచి 16వ తేదీ వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున తెనాలికి చెందిన కేఎస్‌కే తైక్వాండో అకాడమీ క్రీడాకారులు కె.భువనశ్రీ, పి.హరిణి పాల్గొన్నట్లు కోచ్ కె.శ్రీనివాసరావు తెలిపారు. అంతేకాకుండా మహారాష్ట్రలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు నిర్వహించనున్న అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు వీరి ఎంపికైనట్లు చెప్పారు. వీరిని అకాడమీలో సోమవారం అభినందించారు. కార్యక్రమంలో ఏపీ తైక్వాండో జనరల్ సెక్రటరీ కె.వెంకటేశ్వరరావు, కృష్ణా, పాల్గొన్నారు.

ఉద్యోగులు ఐటీ రిటర్న్స్‌లో సపోర్టింగ్ డాక్యుమెంట్స్ జత పరచాలి

గుంటూరు వెస్ట్: ప్రభుత్వ ఉద్యోగులు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇన్‌కంట్యాక్స్ పొందుపరిచే దస్తావేజులు, అనంతరం రిటర్న్స్ కోసం పంపించే సపోర్టింగ్ డాక్యుమెంట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి పంపించాలని జిల్లా ఖజానా శాఖ అధికారి బి.రాజగోపాలరావు సోమవారం తెలిపారు. ఈ మేరకు సంబంధించి అన్ని ప్రభుత్వ శాఖల డీడీఓలకు లేఖలు పంపించారు. ప్రభుత్వ ఉద్యోగులు రిటన్స్, క్లయిమ్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఆయా ఎస్టీఓ కార్యాలయాలు, జిల్లా ఖజానా కార్యాలయాన్ని, సంబంధిత శాఖల డీటీఓలను సంప్రదించాలని కోరారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

సర్కిల్ శాస్త్రా సెంటర్
#27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, టీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ - 520002. ఫోన్ : 0866-2571633, 2571634, ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

[illegible]

1) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : శ్రీ మెస్సర్స్ లక్ష్మి కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ వి.వి.రామిరెడ్డి, [illegible] (ఖాతా నెం.05704015003432, 05707121000142, 05708191000063 & 05707201000611)

డి.నెం. 8-211, [illegible], గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003.

హామీదారు : శ్రీ పత్తాల రూపశ్రీ — బ్రాంచ్ ఆఫీస్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్ (ఇ-ఓబిసి), కొత్తపేట, గుంటూరు-(057010)

డిమాండ్ నోటీసు తేది : 28-04-2021 ప్రకారం తేది.31-03-2021 నాటికి బకాయి రూ.2,52,19,991.37 పై [illegible] మరియు తేది.01-04-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు [illegible]. లాంఛనాత్మక స్వాధీనతా తేది : 22.06.2021

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 02-08-2023, సాయంత్రం 4 గం॥ల లోపు

బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది, సమయం: 03-08-2023 ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ గం॥ 2.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇ.ఎమ్.డి)
డాక్యుమెంట్ నెం.4246/2013, తేది.17-04-2013 ప్రకారం శ్రీమతి పత్తాల రూపశ్రీ, భర్త : శ్రీ దశరథ రామిరెడ్డి గారి పేరున గల ఆస్తి : [illegible] ఈ హద్దుల మధ్య 200 చ.గ.లు లేదా 167.22 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము.	రూ. 27.00 లక్షలు	రూ. 2.70 లక్షలు
డాక్యుమెంట్ నెం.312/2016, తేది.12-01-2016 ప్రకారం శ్రీమతి పత్తాల రూపశ్రీ, భర్త : శ్రీ దశరథ రామిరెడ్డి గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 17.90 లక్షలు	రూ. 1.79 లక్షలు
డాక్యుమెంట్ నెం.1822/2016, తేది.20-06-2016 ప్రకారం శ్రీ పత్తాల దశరథ రామిరెడ్డి, తండ్రి : వి.వీరారెడ్డి గారి పేరున గల ఆస్తి : [illegible] ఈ హద్దుల మధ్య 247-3/9 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము.	రూ. 44.60 లక్షలు	రూ. 4.46 లక్షలు
డాక్యుమెంట్ నెం.4607/2017, తేది.31-07-2017 ప్రకారం శ్రీ పత్తాల దశరథ రామిరెడ్డి, తండ్రి : వి.వీరారెడ్డి గారి పేరున గల ఆస్తి : [illegible] హద్దుల మధ్య 224-1/9 చ.గ.లు (లేదా) 187.7 చ.మీ.లు విస్తీర్ణం గల ఖాళీ స్థలము మాత్రమే.	రూ. 30.40 లక్షలు	రూ. 3.04 లక్షలు

2) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ సప్తగిరి కాటన్ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి జి.భవాని — డి.నెం.ఓ.నెం.4-14-26, [illegible], గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522007. (ఖాతా నెం.019500870011473, 019500IL00000598, 019500IB00010294)

హామీదారు : శ్రీ గుండా సాంబశివరావు, శ్రీ తల్లం కాశీ విశ్వనాథం, శ్రీ కొల్లిపర ప్రసాదరావు — బ్రాంచ్ ఆఫీస్ : స్టేషన్ రోడ్, గుంటూరు (019500)

డిమాండ్ నోటీసు తేది : 04-05-2022 ప్రకారం తేది.02-05-2022 నాటికి బకాయి రూ.5,04,23,613.00 పై. [illegible] మరియు తేది.02-05-2022 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు [illegible]. లాంఛనాత్మక స్వాధీనతా తేది : 14.07.2022

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 02-08-2023, సాయంత్రం 4 గం॥ల లోపు

బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది, సమయం: 03-08-2023 ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ గం॥ 2.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇ.ఎమ్.డి)
డాక్యుమెంట్ నెం.991/2016, తేది 09.02.2016 ప్రకారం శ్రీమతి గుండా భవాని గారి పేరున గల ఆస్తి : [illegible] పై హద్దుల మధ్య విస్తీర్ణం 406.66 చ॥గ॥లు లేదా 340 చ॥మీ॥ల ఖాళీ స్థలం [illegible]	రూ. 25.20 లక్షలు	రూ. 2.52 లక్షలు
డాక్యుమెంట్ నెం.992/2016, తేది 09.02.2016 ప్రకారం శ్రీమతి గుండా భవాని గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 11.10 లక్షలు	రూ. 1.11 లక్షలు
డాక్యుమెంట్ నెం.7407/2015, తేది 27-08-2015 ప్రకారం శ్రీ గుండా సుబ్బారావు గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 20.70 లక్షలు	రూ. 2.07 లక్షలు
డాక్యుమెంట్ నెం.1731/2016, తేది 04-03-2016 ప్రకారం శ్రీ కొల్లిపర ప్రసాద్ రావు గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 56.90 లక్షలు	రూ. 5.69 లక్షలు
డాక్యుమెంట్ నెం.2448/2013, తేది 30-03-2013 ప్రకారం శ్రీ తల్లం కాశీ విశ్వనాథం గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 24.90 లక్షలు	రూ. 2.49 లక్షలు
డాక్యుమెంట్ నెం.2447/2013, తేది 30-03-2013 ప్రకారం శ్రీ తల్లం కాశీ విశ్వనాథం గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 11.10 లక్షలు	రూ. 1.11 లక్షలు
డాక్యుమెంట్ నెం.2243/2013, తేది 28-03-2013 ప్రకారం శ్రీ తల్లం కాశీ విశ్వనాథం గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 24.90 లక్షలు	రూ. 2.49 లక్షలు
డాక్యుమెంట్ నెం.2244/2013, తేది 28-03-2013 ప్రకారం శ్రీ తల్లం కాశీ విశ్వనాథం గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 11.10 లక్షలు	రూ. 1.11 లక్షలు
డాక్యుమెంట్ నెం.2242/2013, తేది.28.03.2013 ప్రకారం శ్రీ తల్లం కాశీ విశ్వనాథం గారి పేరున గల ఆస్తి : [illegible]	రూ. 11.10 లక్షలు	రూ. 1.11 లక్షలు
దస్తావేజు నెం.2245/2013, తేది.28.03.2013 ప్రకారం శ్రీ తల్లం కాశీ విశ్వనాథం గారి పేరున గల ఆస్తి : గుంటూరు జిల్లా, [illegible] సర్వే నెం. డి.నెం.18, ఆర్.ఎల్.పి నెం.41/2009, ప్లాట్ నెం.44 లో 200 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం [illegible] ప్లాట్ నెం.43. పైన తెలిపిన హద్దులలో 200 చ॥గ॥లు లేదా 167.23 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం [illegible]	రూ. 11.10 లక్షలు	రూ. 1.11 లక్షలు

3) ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు : మెస్సర్స్ శ్రీ రాజీవ్ కీర్తి కాటన్ కార్పొరేషన్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : శ్రీమతి వి.వి.ఎన్.లక్ష్మి, డి.నెం.6-14-67, 4/8, [illegible], గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522002. (ఖాతా నెం.10834016000165, 10838191000038 & 10837121000315)

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (e-OBC), బ్రాంచ్ ఆఫీస్: ఏమ్.జి. రోడ్డు, లక్ష్మీపేట - (108310)

డిమాండ్ నోటీసు తేది : 08-04-2021 ప్రకారం తేది.31-03-2021 నాటికి బకాయి రూ.3,57,04,748/- [illegible] మరియు తేది.01-04-2021 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు [illegible]. లాంఛనాత్మక స్వాధీనతా తేది : 06-07-2021

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 02-08-2023, సాయంత్రం 4 గం॥ల లోపు

బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ-వేలం తేది, సమయం: 03-08-2023 ఉ॥ గం॥ 11.00 నుండి మ॥ గం॥ 2.00 వరకు

సెక్యూరిటీ / ఆస్తి వివరాలు మరియు ఆస్తి యజమాని / తనఖాపెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇ.ఎమ్.డి)
గుంటూరు, [illegible] డి.నెం.8-3-24 [illegible] సర్వే నెం.7, అసెస్‌మెంట్ నెం.15958 ప్రకారం, 131 చ॥గ॥లు విస్తీర్ణంలో [illegible] డాక్యుమెంట్ నెం.1000/2012 ప్రకారం [illegible]	రూ. 31.20 లక్షలు	రూ. 3.12 లక్షలు

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3) [illegible]
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ http://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.03-08-2023, ఉదయం గం.11-00 ల నుండి మధ్యాహ్నం గం.2-00 ల వరకు నిర్వహించబడును.
5) [illegible] https://www.ibapi.in, https://eprocure.gov.in/epublish/app, http://www.mstcecommerce.com/ , www.pnbindia.in [illegible]

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్దమైన అమ్మకం ప్రకటన

ప్రదేశం : విజయవాడ, తేది : 15-07-2023

సం/– అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్